తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
# ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్

**విలేకరులు కావలెను**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 196 శనివారం 24 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5

నేపాల్‌లో నదిలోకి

## దూసుకెళ్లిన బస్సు

▶▶ 14మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్,ఆగస్ట్23 తెలంగాణ ముచ్చట్లు : నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచార



మందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు

## మేం సిద్ధం



- తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం
- గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్

న్యూఢిల్లీ,ఆగస్ట్23 : ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు

2లో

మూగజీవాల సంరక్షణలో

## ప్రభుత్వం నిర్లక్ష్యం

- పశువులకు వ్యాధులు సోకితే సరైన చర్యలు లేవు
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ



హైదరాబాద్, ఆగస్ట్23 తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. ఎమ్మ్జ్‌÷న్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని అన్నారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రెండు వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.

2లో

రైతులను రెచ్చగొట్టి

## ధర్నాలు

ఎమ్మెల్సీ కోదండరాం ఘాటు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్23 : రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టిపోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని టెక్నికల్ ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా


2లో

హత్యాచార నిందితుడు

## రాయ్‌కు కస్టడీ

- 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశం

కోల్‌కతా,ఆగస్ట్23 తెలంగాణ ముచ్చట్లు : వైద్య విద్యార్థినిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు కోల్‌కతాలో



ప్రత్యేక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు నిందితుడిని భారీ భద్రత మధ్య సీల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం సంజయ్‌రాయ్‌కు 14 రోజుల

2లో

## అనిల్ అంబానీపై సెబీ వేటు

- సెబీ రూ.25 కోట్ల జరిమానా
- మరో 24 సంస్థలపైనా నిషేధం

ముంబై, ఆగస్ట్23 తెలంగాణ ముచ్చట్లు : ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ÷నాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ

2లో

## రుణమాఫీలో సమస్యల పరిష్కారం

- క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ
- అందుబాటులోకి ప్రత్యేకంగా మొబైల్ యాప్
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్23తెలంగాణ ముచ్చట్లు : రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.2 లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

కాళేశ్వర మిషన్ ముందుకు

## ఎస్ఇ ఫజల్

హైదరాబాద్,ఆగస్ట్23 తెలంగాణ ముచ్చట్లు : కాళేశ్వరం కమిషన్ ముందు నీటి పారుదల శాఖ సీడీవో ఎస్ఈ ఫజల్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ పీసీ ఘోష్ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఫజల్ వెల్లడించారు. మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో సీకెంట్ పైల్‌కు వెళ్లాలని కాళేశ్వరం సీఈ చెప్పారన్నారు. సుందిళ్ల రెండో బ్లాక్-ఏలో అదనపు 6 వెంట్లు డిజైన్‌లో లేవని తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం మేరకు తర్వాత అదనపు వెంట్లు వేసినట్లు చెప్పారు. కాళేశ్వరం సీఈ నివేదిక మేరకు క్రాస్ సెక్షన్స్ ఆమోదించామన్నారు. ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని పరిశీలించకుండానే వాటిని ఆమోదించినట్లు చెప్పారు. మరోవైపు సీడీవో విశ్రాంత ఈఎన్సీ నరేందర్‌రెడ్డి

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు !

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటి చుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పించి అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం మధిర మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి అర్జీల పరిష్కారం, ఓటరు జాబితా సవరణ పై రెవెన్యూ అధికారులతో మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సోమవారం స్వీకరించిన దరఖాస్తులు, ఆ వారంలోనే, శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి తెలుపాలన్నారు. ఓటరు జాబితా సవరణలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఇంటింటి సర్వే పటిష్టంగా జరగాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో మధిర నియోజకవర్గ తహసీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం

ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతుందని చెప్పారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందని చెప్పారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని అన్నారు. రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయన్నారు. వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు కోరారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయి. దీంతో రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేక పోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందుల చిట్టీ రాసి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను 1962 నెంబర్ తో పశు వైద్య సంచార వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. దీనిపై ప్రశంసలు కురిపించిన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సూచించింది. అంతటి గొప్ప కార్యక్రమ నిర్వహణను మీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. సంచార వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతున్నది. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మీరు గాని, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నది. ఇప్పటికే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అటకెక్కించారు, చేపల పంపిణీని ఆలస్యం చేస్తున్నారు. ఇప్పుడు మందులు సరఫరా చెయ్యక మూగజీవాల మరణాలకు కారణమవుతున్నారు. వానాకాలంలో వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు.

# మంగళగిరిలో స్కిల్ సెన్సస్ సర్వే

## అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశం

అమరావతి,ఆగస్ట్23తెలంగాణ ముచ్చట్లు : మంగళగిరిలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. స్కిల్ సెన్సస్ సర్వేపై అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'యువతకు చెందిన ఎడ్యుకేషన్, ఎంఎ÷-లాయిమెంట్, స్కిల్ ప్రొ÷ల్స్‌ను స్కిల్ సెన్సస్‌లో క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెజ్యూమ్ తయారు చేయాలి. విద్య, నైపుణ్య అర్హతలు ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేయాలి. ప్రముఖ కంపెనీలు ఆ ప్రొ÷ల్స్‌ని నేరుగా చూసేలా యాక్సెస్ ఇస్తాం. తద్వారా ఆయా కంపెనీలు తమకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి వస్తుంది. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పన.. ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యం. అర్థవంతంగా ఉండాలి.

# కాళేశ్వర మిషన్ ముందుకు ఎస్ఇ ఫజల్

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు రెండో రోజు విచారణకు హాజరయ్యారు. గురువారం నాటి విచారణకు కొనసాగింపుగా 2 లేఖలను కమిషన్‌కు అందజేశారు.

# అనిల్ అంబానీపై సెబీ వేటు

నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబీ తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్ఎఫ్‌హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. ఉదాహరణకు 2018లో కంపెనీ షేరు ధర రూ.59.60 వద్ద ఉందని తెలిపింది. 2020 నాటికి కంపెనీ మోసం బయటకు రావడం, నిధులు అడుగంటిపోవటంతో షేరు విలువ రూ.0.75కు పడిపోయినట్లు గుర్తుచేసింది. ఇప్పటికీ తొమ్మిది లక్షల మంది వాటాదారులు నష్టాలతో కొనసాగుతున్నారని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబీ భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపై చర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరందరిపై నిషేధం విధించడం గమనార్హం.

# రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా? అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు. జనాలకి దూరం అవుతానని సెక్యూరిటీ వద్దు అన్నానని కోదండరాం వెల్లడించారు.తనను లోక్ సభకు పోటీ చేయమని కేసీఆర్ అడిగారు. తాను నో చెప్పానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి సహకరిస్తామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అన్నారు.

# హత్యాచార నిందితుడు రాయ్‌కు కస్టడీ

జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో.. పోలీసులు అతడిని జైలుకు తరలించనున్నారు. అలాగే, సంజయ్ రాయ్‌కు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరుచేసింది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ఇటీవల వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రం÷-రతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై జరిగిన ఈ దారుణం, ఆస్పత్రిపై దాడి ఘటనల నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం తీరుపైనా విమర్శలు వచ్చాయి. మరోవైపు, ఈ దారుణం జరిగిన రోజు డ్యూటీలో ఉన్న ఆర్జీ కర్ ఆస్పత్రి, వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారించింది. ఈ విచారణలో సందీప్ ఘోష్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై-డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి మంజూరు చేసింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జిల్లాలో పశు గణనను పకడ్బందీగా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో పశు గణనను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. 21వ జాతీయ పశుగణన ను పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21వ అఖిల భారత పశుగణన 1 సెప్టెంబర్, 2024 నుండి 31 డిసెంబర్, 2024 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 589 గ్రామ పంచాయతీలలో, 4 పట్టణ ప్రాంతాలు కలిపి మొత్తం 999 ఆవాస ప్రాంతాల్లో సమగ్ర పశుగణన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను 380 రెవెన్యూ గ్రామాలకు 150 మంది ఎన్యుమరేటర్లు, 40 మంది సూపర్వైజర్లను నియమించినట్లు ఆయన అన్నారు. పశు గణన ఎంతో కీలకమైనదని, సమన్వయంతో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి, డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయాలన్నారు. పశువుల గణన సరైన ప్రణాళిక, పశుసంక్షేమ కార్యక్రమాలను రూపొందించడానికి, ఈ రంగంలో మరింత అభివృద్ధి ని సాధించడానికి ఈ ప్రధాన సమాచారం మూలమని అన్నారు. దీనివలన పూర్తి స్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు, పశువులకు సంబంధించిన మందులు ప్రభుత్వం సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాడి రైతులకు సంక్షేమ పథకాలు అమలుచేయడానికి ప్రభుత్వానికి ఖచ్చితమైన అవగాహన కల్గుతుందన్నారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకొని పశుగణన ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. బి. వేణుమనోహర రావు మాట్లాడుతూ, చివరి పశుగణన అంటే 20వ పశుగణన 2019 లో నిర్వహించినట్లు, వచ్చే సెప్టెంబర్ నుండి 21వ పశుగణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు, ఇతర పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు. పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డా. సుబ్బారావు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డేటా సేకరణ, పశుజాతులు, గణన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డా. రాధాకిషన్, డా. శ్రీరమణి, డా. అరుణ, డా. రాజు, పశువైద్యులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మధిర నియోజకవర్గ మండలాల ఎంపిడిఓ లు, ఎంపిఓ లతో పారిశుద్ధ్యం పై సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలు శుభ్రంగా వుండేలా, నీరు ఆగకుండా ప్రవహించేలా వుండేలా చూడాలన్నారు. ఖాళీ ప్లాట్లు, ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, పొదలు శుభ్రం చేయాలని, నీటి నిల్వలు ఉంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. డెంగ్యూ, జ్వరాలు వచ్చిన చోట, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని, అన్ని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ ఎంపిడిఓ లు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# 25న జెవివి జిల్లా మహా సభ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల 25న ఆదివారం ఖమ్మం లోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో జెవివి జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు తుమ్మల శివన్నారాయణ, కె.రామారావు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం లోని జెవివి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత మహా సభ నుండి నేటి వరకు కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించుకొనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహా సభను జయప్రదం చేయాలని కోరారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ను కలిసిన డి ఎస్ మహేష్




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గా కొల్లాపూర్ నియోజక వర్గం పానుగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసిసిబి చైర్మన్ గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ మహేష్ గారు మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి కి డిఎస్ మహేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## - మాజీ మంత్రి పువ్వాడ

## - పార్టీ ప్రమాదబీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన పువ్వాడ..




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం నగరం 14వ డివిజన్ కు చెందిన ఇసంపల్లి శ్రీనివాసరావు మార్బుల్ వర్కర్ గా పనిచేసుకుంటూ బిఆర్ఎస్ కార్యకర్తగా సభ్యత్వం తీసుకున్నాడు. అతను ఇటీవల మార్బుల్ పనిచేస్తూ కరంట్ షాక్ తగిలి మరణించాడు. ఆ కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా 2 లక్షల చెక్కును శ్రీనివాసరావు భార్య ఉపేంద్రమ్మ కి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల ప్రమాదబీమా కుటుంబానికి ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబాన్ని ఆదుకుంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని పార్టీ మనమందరికి అండగా ఉంటు%శీ%దని పువ్వాడ అన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు,డివిజన్ అధ్యక్షులు జానీ,ఎస్సి సెల్ రామనర్సయ్య,మైనారిటీ సెల్ దస్తగిరి,కోటి,నాగరాజు,అశోక్,సతీష్,వెంకన్న,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో లైన్మెన్ మృతి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన మునగల శెట్టి రవి గత కొంత కాలంగా అడ్డాకుల సబ్ స్టేషన్ కాంట్రాక్టు బేసిక్ లో లైన్మెన్గా పనిచేస్తున్నాడు. శుక్రవారం విద్యుత్ మరమ్మత్తుల విషయంలో డాక్టర్ మండలం కాటవరం గ్రామంలో విద్యుత్ స్తంభం ట్రాన్స్ఫారం బంపర్ మారుస్తూ కరెంటు షాక్ గురై మునగల శెట్టి రవి (27) మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కాటవరం గ్రామంలో కరెంటు లేకపోవడంతో ట్రాన్స్ఫారం ఫ్యూజ్ మార్చడానికి రవి సబ్ స్టేషన్ లో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న గట్టప్ప కు ఫోన్ చేసి ఎల్సి ఇవ్వాలని కోరడమైనది. ఇంతలో ఏ తప్పిదం జరిగిందో తెలియదు కానీ రవి అడిగిన గ్రామానికి కాకుండా మరో గ్రామానికి ఎల్సి ఇవ్వడంతో ప్రమాదం జరిగి విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. వెంటనే హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని రవి బంధువులు తెలిపారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి సతీమణి ఆశీర్వాదం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** నగరంలోని బురహాన్ పురానికి చెందిన కొండపల్లి ఉపేందర్ రెడ్డి కుమార్తె వివాహం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి హాజరై నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# టీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కిరణ్ కుమార్ ఎన్నిక

## - పదో వార్షికోత్సవంలో ఎంపిక చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ సుదర్శనం..



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మానుకొండ కిరణ్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తాళ్లపెంటలో జరిగిన టిసిసి 10వ వార్షికోత్సవంలో నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ ను నియమించారు. ఈ మేరకు టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం ఆయనను ఎంపిక చేస్తూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి అధికారికంగా ప్రకటించారు. కిరణ్ కుమార్ ఇప్పటివరకు టిసిసి కమిటీలో మెంబర్ గా చురుకైన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఉత్సాహవంతుడు, యువకుడు, అన్ని విషయాలపై అవగాహన, సమర్థత కలిగి ఉండటంతో రాష్ట్ర వర్కింగ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా అహర్నిశలు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘంలో పాస్టర్ల సమస్యలు పరిష్కారానికి, ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలను తీసుకొచ్చేందుకు పాటు పడతానని వెల్లడించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను ఎంపిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి

## ఘన నివాళులర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



ప్రకాశం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153 వ జయంతి సంధర్భంగా ఘన నివాళు లర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపియస్. స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి బిరు దాంకితుడు స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు శ్రీ ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోదరాయుని పాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారని, ఎంతో కష్టపడి విద్యాబ్యాసం చేసి లండన్ లో బారిష్టర్ పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, మద్రాస్ లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీషర్ల తుపాకీకెదురుగా గుండె చూపించి ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారని, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిదర్శనంగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడి స్వతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని, ఆంధ్ర రాజకీయాలలో వెలుగొందిన వ్యక్తులలో ప్రముఖుడని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజాసేవకుడయ్యారని,ఆయన జాతికి చేసిన సేవలను గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని, అలాంటి మహనీయులైన ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, అశోక్ బాబు, ఏవో సులోచన, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, డీపీఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు లేని గ్రామాలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

## - ప్రజలంతా గ్రామసభలో మీ గ్రామ సమస్యలను తెలియజేయాలి

## - జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి సమస్యలు లేని స్వర్ణ గ్రామాలు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలంతా మీ సమస్యలను గ్రామ సభలో తెలియజేయాలనిహొజిల్లా ఇంచార్జ్ కలెక్టర్హొ శివ్ నారాయణ్ శర్మహొఅన్నారు. గార్లదిన్నె మండలం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలకు సంబంధించి స్మశాన వాటిక దారులు, వాటి పునరుద్ధరణ, సిసి రోడ్లు, వయో వృద్ధాప్య పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, వీధి దీపాలు, గృహ నివాసాల మధ్యలో చెత్తను తీసివేయాలన్నారు. నీటి కొళాయిలు ఇంకా పలు సమస్యలకు సంబంధించి చర్చించి గ్రామసభ ఆమోదంహొకోరుతూ పంపడం జరుగుతున్నదని తెలిపారు. ఈ గ్రామసభ మీకోసం మీ సమస్యలు తీర్చడానికిహొఅధికారులంతా కలసి ఈ గ్రామానికి రావడం, అభివృద్ధిపై చర్చించి సమస్యలను తీర్చుకోవడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కానీ ఈ గ్రామ సభలోహొ కొంతమంది మాత్రమే సమస్యలను చెప్పారని, మిగతా వారంతా మాట్లాడడం లేదని, ఇంకా చెప్పని వారు చెప్పలేని వారు ప్రతి సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహిస్తారన్నారు. అందులో తమ సమస్యలను పరిష్కారం లభిస్తుందని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించలేని సమయంలోహొ జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం నిర్వహిస్తారని, అందులో తెలుసుకోవచ్చునిహొమీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతాయని, పెద్ద సమస్య ఏదైనా ఉంటే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి వెంటనే పరిష్కరించేందుకుహొకృషి చేస్తామన్నారు. ఇలాంటి అవకాశాలను గ్రామస్తులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజలు కలిపి గ్రామాభివృద్ధికి సమిష్టి రావాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో గ్రామ స్వరాజ్య స్థాపనకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న మాట్లాడుతూ.. ప్రతి ఊరిలో గ్రామసభలు జరుగుతూ ఉంటాయి కానీ జరుగుతున్న గ్రామసభ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. మీ సమస్యలంతా గుర్తించి ఇంకా ఏం చేయాలి ఏం కావాలి ఈ గ్రామ సభ ద్వారా గుర్తించి గ్రామసభల ఆమోదించుకొని పంచాయతీ సెక్రెటరీ మరియు డిపిఓ గారు మా దృష్టికి సమస్యలన్నీ క్రమ పద్ధతి ద్వారా పూర్తి చేయుటకు కాలువలు నీటి కొళాయి స్మశాన వాటిక దారులు, రోడ్లు వీధి దీపాలు, ఇంకా ఇతర విషయాల గురించి చెప్పడం జరిగిందని కానీ మహిళలు వారి సమస్యలను పూర్తిస్థాయిలో చెప్పలేకపోయామని బాధపడకుండా ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న విషయాలను మీకు తెలుసు కాబట్టి ఒక్కొక్కరు ఒక్కొక్క విషయాన్ని చెప్పడం ద్వారా గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.


# బహుజనుల కోసం నూతన జాతీయ పొలిటికల్ పార్టీనీ ఏర్పాటు చేయనున్న అబ్బగోని అశోక్ గౌడ్



బాల్కొండ నియోజకవర్గం,తెలంగాణ ముచ్చట్లు : బీసీల కోసం బీసీల పొలిటికల్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందని బహుజనుల కోసం జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు అబ్బగోని అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని మరియు బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయపరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారని అశోక్ గౌడ్ తెలియజేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీల తలరాతలు మారట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారని, ఈ డెమోక్రటిక్ కంట్రీలో స్వేచ్ఛను కల్పించారని ఆయన తెలియజేశారు. సావిత్రిబాయి, జ్యోతి బాపు పూలే ఆశయాలను కొనసాగించడానికి ఈ యొక్క పార్టీని ప్రారంభిస్తున్నామని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు.తెలంగాలో పార్టీ నిర్మించడానికి ముఖ్య కారణం.. ప్రస్తుతం ఉన్నటువంటి అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో బీసీలకు సరైన స్థానం లేక పోవడం. గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఒక బీసీ నాయకుడు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలియజేశారు. ప్రభుత్వాలు మారిన పార్టీలు వేరైనా వారి పరిపాలన ఏజెండా మాత్రం ఒకటే. బీసీలను బానిసలు చేసుకోని అగ్రవర్ణ పార్టీలు రాజ్యాధికారం కొనసాగిస్తున్నాయి. దీన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశంలోనే అత్యంత జనాభా కలిగినటువంటి 70 శాతం బీసీలకు రాజ్యాధికారం రావడం లేదు. దీనికోసం అనేక బిసి సంఘాలు ఉన్నప్పటికీ అనేక రకాలుగా ఉద్యమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలలో చలనం కలవడం లేదు. దానికి నిదర్శనం సరైనటువంటి బీసీల పొలిటికల్ పార్టీలు లేకపోవడం.. బీసీల యొక్క పార్టీ ఉండడంవల్ల పూర్తిగా న్యాయం జరుగుతుందని అందువల్ల ఈ యొక్క నిర్ణయాన్ని తీసుకున్నట్టు అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. మా పార్టీ యొక్క సిద్ధాంతం జనాభా దమాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా ప్రకారం కులగణన జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీల పైన ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం పట్ల అబ్బగోని అశోక్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట ఇంతవరకు నెరవేర్చకపోవడం పట్ల దాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎస్సీ, ఎస్సీ, బీసీలు 90% పైగా ఉన్న ఈ దేశంలో మరియు రాష్ట్రంలో బహుజనులు ఇంకా బానిసలు గానే ఉండే పరిస్థితి నెలకొంది. కేవలం 10 శాతం లేనటువంటి అగ్రవర్ణాలు ఈరోజు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయి. రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. బీసీ కార్మికులు చేసుకునే జీవనం సాగిస్తున్నారు. వారికి సరైన ప్రోత్సాహం మరియు జీవనాధారం లేకుండా ఆర్థిక సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదేవిధంగా బీసీ కార్మికుల పిల్లలు కూడా చివరకు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వాళ్లు కూడా కులవృత్తులు లేదా ఏదో కార్మికులుగా పనిచేసుకునే పరిస్థితి ఏర్పడింది అని అబ్బ గోని అశోక్ గౌడ్ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారు కామారెడ్డి బీసీ డెకరేషన్ కోసం ఆమరణ దీక్ష చేపట్టనున్నారు. అందుకోసం మేము సైతం ఆ యొక్క దీక్షలో పాల్గొనడానికి కదిలి వెళ్తామని తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు పూర్తిగా న్యాయం జరిపించేలా పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా బీసీ మహిళలకు మా పార్టీలో ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తామని తెలియజేశారు.తెలంగాణ ఉద్యమం తరువాత రాబోయేది బీసీల ఉద్యమమేనని బహుజనుల నూతన జాతీయ పొలిటికల్ పార్టీ వ్యవస్థాపకులు, పార్టీ అధ్యక్షుడు అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు.

# ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్





గుంటూరు,తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజ, ఉపాధి అధికారి, ఇంచార్జ్ జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రఘు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఆర్ వెంకట్రావు, ఉప సంచాలకులు ఎం సుధాకర రావు , జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ మదుసూదన్, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, జిల్లా భూగర్భజనలవనరుల శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్ రెడ్డి, కార్మిక శాఖ సహాయ కమిషనరు కృష్ణవేణి, ఏపీఐఐసీ జీఎం దీవెన్, నాబార్డు డీడీఎం శరత్, దళిత మహిళా ఔత్సహిక పారిశ్రామిక వేత్తల చాంభర్ రీజినల్ మేనేజరు పరిమణ, జిల్లా నైపుణ్యాధికారి ప్రణయ్, ఎస్ఎస్సీసీఐ రీజినల్ హెడ్ పరిమణ, ఎఫ్ ఏ పీ ఎస్ ఐ ఏ కో ఆర్డినేటర్ అజయ్ కుమార్, చిల్లీస్ ఎక్స్పోర్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగదీశ్ బండారీ, కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ సెక్రటరీ సురేందర్ పాల్గొన్నారు.

# ప్రజలు ఇస్తేనే ఏ పదవైనా వస్తుంది

## జగన్ ప్రతిపక్ష హోదా డిమాండ్‌పై బాబు సెటైర్లు

అంబేద్కర్ కోనసీమ,ఆగస్ట్23తెలంగాణ ముచ్చట్లు : ఆంధప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అడుగుతున్న ప్రతిపక్ష హోదాపై తొలిసారి చంద్రబాబు స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న జగన్ వాదనకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, కానీ ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఇస్తే హోదా.. గెలిపిస్తే పదవి వస్తాయని అన్నారు. నేరాలు, బెదిరింపులతో హోదా, పదవులు రావని చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైఎస్ జగన్ అసెంబ్లీ స్పీకర్‌కు వినతి పత్రాలు సమర్పించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక




# లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ

## - కోరుట్ల ఎమ్మెల్యే : డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**ఉమ్మడి కరీంనగర్ (ఇబ్రహీంపట్నం) తెలంగాణ ముచ్చట్లు :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్ద%శీ%డి, మూలరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, తిమ్మాపూర్, గోధూర్, ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాల్లో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 74 మంది లబ్ధిదారులకు రూ. 20,72,400 విలువగల 74 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామాలకి వెళ్లి పంపిణీ చేశారు.

# ఏ.ఐ.ఎస్.బి. అధ్వర్యంలో గోడప్రతి ఆవిష్కరణ

## - ఏ.ఐ.ఎస్.బి.రాష్ట్ర ఉపాధ్యక్షులు : అతికెం రాజశేఖర్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (కరీంనగర్)తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏ.ఐ.ఎస్.బి. కమిటీ అధ్వర్యంలో "మాదకద్రవ్యాలను అరికడుదాం – బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం"అనే అంశంపై రూపొందించిన గోడప్రతి (వాల్ పోస్టర్) ని ఏ.ఐ.ఎస్.బి.రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికెం రాజశేఖర్ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు, మహేష్, సురేష్,వేణు, శ్రీకాంత్, గణేష్, శైలేష్, వెంకట్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు






**బాల్కొండ నియోజకవర్గం ఆగస్టు 23, తెలంగాణ ముచ్చట్లు :** వేల్పూర్ మండల కేంద్రంలోని శుక్రవారం దేవి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారి జంగమ గంగాధర్ తెలిపానారు. ఈ సందర్భంగా పూజారి జంగమ గంగాధర్ మాట్లాడుతూ.. ఉదయం పల్లకి సేవ అనంతరం పంచామృత అభిషేకం భక్తులకు ప్రసాదు విత్తరణ అమ్మవారుకు గతవారం మెడలో వేసిన గాజులను మహిళలకు ఇవ్వడం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవే లక్ష్యంగా

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సేవలు అభినందనీయం

## - 16 వ వార్డు కౌన్సిలర్ : కొండ కనుకయ్య

## - రూ.20,116 విరాళం అందజేత



**ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆవరణలో నిత్యాన్నదానంతో పాటుగా శుక్రవారం ఓ వ్యక్తి మరణిస్తే, మృతుని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచిత భోజనం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ లాంటి ఎన్నో సామాజిక సేవలను అందిస్తున్న,సామాజిక సేవే లక్ష్యంగా పని చేస్తున్న అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని స్థానిక 16 వ వార్డు కౌన్సిలర్ కొండ కనుకయ్య అన్నారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి–రాజేష్ దంపతులు సేవా కార్యక్రమాల గురించి వివరించగా సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి తమ వంతుగా సంవత్సరం అన్నదాన, తదితర సామాజిక సేవాకార్యక్రమాలకు రూ. 20,116 లను విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోట లహరి– రాజేష్ దంపతులు కౌన్సిలర్ కొండ కనుకయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికారులూ.. ఆదుకోరా..!



**వెంకటాపురం, తెలంగాణ ముచ్చట్లు :** ఈ ఫోటోలో కనబడుతున్న వృద్ధ దంపతులు వెంకటాపురం మండల లోని నేలారిపేట గ్రామంలో ఒక శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనంలో తలదాచుకుంటున్న అభాగ్యులు వీరి పేర్లు యర్రం రాములు వయసు సుమారు 70 సంవత్సరాలు అతని భార్య మల్లక్క మానసిక వికలాంగురాలు కుమారుడు మహేష్ వీరికి కనీసం సెంటు భూమి కానీ సొంత ఇల్లు కానీ ఎటువంటి ఆసరా లేని నిర్భాగ్యులు వీరు ప్రస్తుతం వి మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధుల కోట కింద కేటాయించిన భవనంలో వారు ఉండకుండా నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న భవనంలో వీళ్లు ఎంతోకాలంగా తలదాచుకుంటున్నారు వీళు గతంలో ఎన్నోసార్లు ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థులకు తమ గోడు వెళ్ళబుచుకున్న ఏరు దాటే అంతవరకు ఓడ మల్లయ్య ఏరు దాటిన తర్వాత బోడ మల్లయ్య అనే తీరుగా వ్యవహరిస్తున్నారు అలాగే అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఇప్పటివరకు వారికి కనీసం వృద్ధాప్య పెన్షన్ కానీ ఖాళీగా ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ కానీ మంజూరు చేయలేదు వీరి దీనావస్థను గమనించిన స్థానికులు జన సంఘర్షణ ప్రతినిధి ద్వారా వీరి సమస్యను విన్నవించుకున్నారు మీ ద్వారానైనా ఈ సమస్య అధికారుల మరియు రాజకీయనాయకుల దృష్టికి వెళ్లి స్పందించి వీరు సమస్యను పరిష్కరిస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

## - కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ : కొత్తపల్లి రవి




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (శంకరపట్నం) తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి రవి సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో వాహన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, సరైన ధ్రువీకరణ పత్రం లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ వాహనదారులు వాహనాల సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇచ్చిన యెడల వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామనిఎస్సై రవి వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వీర్ల వెంకటేశ్వరరావు - కవిత దంపతులు




**ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : (రామడుగు) ఆగస్టు 23 :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వసుధ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి – పద్మ దంపతుల కుమార్తె స్వాతి రెడ్డి – చంద్ర ప్రకాష్ రెడ్డి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు – కవిత దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఉచిత వైద్య శిబిరం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** పోచారం మున్సిపల్ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోనీ మల్టి పర్పస్ ఫక్షన్ హాల్ లో ఈఎస్ఐ హాస్పటల్, సనత్ నగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శుక్రవారం పోచారం మున్సిపల్ పరిధిలో అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోనీ మల్టి పర్పస్ ఫక్షన్ హాల్ లో ఈఎస్ఐ హాస్పటల్, సనత్ నగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 170 మంది మున్సిపల్ కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూమున్సిపల్ సిబ్బంది వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ పశ్య వేమన రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్ సింగిరెడ్డి సాయిరెడ్డి కో అప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏఈ మహిపాల్ నాయకులు, నల్ల వెల్లి శేఖర్ ముదిరాజ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, డా వెన్నల, మిథున్, రితేష్, మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భాధితునికి ఎల్వోసి అందజేత



**బాల్కొండ నియోజకవర్గం, తెలంగాణ ముచ్చట్లు :** మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఎస్. రాజన్న తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు వైద్య ఖర్చులకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. రెండు లక్షల ఎల్ఓసిని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతుల కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (వేములవాడ), తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మేడ పై నుండి పడి మరణించిన నడిగొట్ల రాజేష్ కుమారుడు ప్రజ్వల్ (4) కుటుంబాన్ని, శాత్రాజుపల్లిలో అనారోగ్యంతో మరణించిన తడుక రాజేశం (42) కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, గుండెకార్ల నరేష్, గడ్డం నరేష్, ఇటిక్యాల రాజు, ఆనందరెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, వంశీ, పరుషరాము, జింక శ్రీధర్, కనకరాజు, మల్లేశం, ఒద్యారం రాయమల్లు, గడ్డం శ్రీనివాస్, బూర రామస్వామి, రవి, సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
శనివారం 24 -08- 2024
వరంగల్


# మున్సిపాలిటీల్లో రోడ్లపై పశువులు,పెంపుడు కుక్కలను వదలడంపై ప్రభుత్వం సీరియస్



నెల్లూరు తెలంగాణ ముచ్చట్లు : ఆగస్టు 23 : పశువులు,పెంపుడు కుక్కల వలన వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు. పెంపుడు జంతువులను రోడ్లపైకి వదలకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్లపై సంచరించే పశువులు,పెంపుడు కుక్కలను మున్సిపాలిటీకి తరలించి యజమానులకు జరిమానా వేస్తాం. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ.

# "ఆంధ్ర కేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153 వ జయంతి





తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పి. నిజాయితీ, నైతిక విలువలతో కూడిన ఆయన జీవనశైలి నేటి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి మార్గదర్శకం. ఆ మహనీయుని మార్గాన్ని మనమందరం అనుస రించి దేశ అభ్యున్నతికి పాటు పడాలని పిలుపు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి యొక్క 153 వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపియస్., గారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ప్రకాశం యొక్క చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయుని పాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, దేశభక్తుడు, మేధావి, ప్రజాసేవకుడు, ధీరుడు, కార్యదక్షుడు.. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు ఎంపికయ్యారన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు. మహాత్మా గాంధీ పిలుపుతో ప్రకాశం న్యాయవాద వృత్తి కి స్వస్తి పలికి స్వాతంత్ర్య సంగ్రామంలోకి వెళ్లారు. ఇది ఆయన జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు గా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా చొక్కాగుండీలు తీసి గుండెచూపి 'కాల్చ' మని నిబ్బరంగా నిల్చి తెల్లదొరలను హడలెత్తించి "ఆంధ్రకేసరి" అని పేరు పొందిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులు. నేడు వారి "జయంతి" సందర్భంగా ఆ మహావీరుడి కి నమస్సుమాంజలు అర్పించుకుందామన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు గారి నిజాయితీ, నైతిక విలువలతో కూడిన జీవనశైలి నేటి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకం. ఆయన చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించి రాష్ట్ర దేశ అభ్యున్నతికి పాటు పడాల్సిన బాధ్యత మనపై ఉన్నదని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, శ్రీనివాస రావు సాయుధ దళం, ఇన్చార్జి ఏవో జయలక్ష్మి, డిఎస్పిలు రవీంద్ర రెడ్డి ఏఆర్,రమణయ్య ఏఆర్, చిరంజీవి హొంగార్డ్స్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి కోసమే గ్రామసభలు

## - ఒకే రోజు జిల్లాలోని 722 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాం - గ్రామసభల్లో ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ ఆనంద్



నెల్లూరు/ఆత్మకూరు, ఆగస్టు 23 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి పలు సమస్యలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గ్రామసభల పర్యవేక్షణకు జిల్లాలోని 38 మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించామని, మండలస్థాయిలో ఎంపిడివో, అధికారులు గ్రామసభల్లో పాల్గొనేలా ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని 722 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామాన్ని కూడా స్వర్ణ గ్రామంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గ్రామంలోని వ్యక్తుల వ్యక్తిగత అవసరాలు, గ్రామ అవసరాలు, ఉపాధిహామీ పనుల అమలు మొదల్కైన అంశాల ప్రాతిపదికన గ్రామసభలు నిర్వహించినట్లు చెప్పారు. మంచినీటి కుళాయిల ఏర్పాటు, మరుగుదొడ్లు, అంతర్గత రోడ్లు, గ్రామాలు%-%పట్టణాల మధ్య అనుసంధాన రోడ్లు, వ్యర్థాల నియంత్రణ, వాటర్ ట్యాంకుల ఏర్పాటు మొదల్కైన గ్రామ కనీస అవసరాలు తీర్చడంతో పాటు గ్రామంలో ఎటువంటి సమస్యలు వున్నాయో గ్రామసభల్లో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ఎంతో ఉపయోపగడే పథకం ఉపాధిహామీపథకం అని, రోజుకు జిల్లాలో లక్ష మందికి పని కల్పించాలని లక్ష్యం నిర్దేశించగా, 50 నుంచి 60వేల మందికి అధికారులు పని కల్పిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ నుంచి ఫిబ్రవరి నెలల్లో వరికోత పనులు వుండడంతో ఆ సమయంలో ఉపాధి పనులు పెద్దగా అవసరం లేదని, ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు ఎటువంటి పనులు వుండవు కాబట్టి ఉపాధిహామీ పనులు పేదలకు అవసరం అవుతాయని, ఈ నెలల్లో ఎక్కువ పనిదినాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ కూడా నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ఎండవేడిమి దృష్ట్యా ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6 గంటల మధ్యలో ఉపాధి పనులకు వచ్చి ఉదయం 10 నుంచి 11 గంటల్లోగా పని ముగించుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పని మధ్యలో గంటగంటకు నీళ్లు తాగాలన్నారు. ఏద్కెనా ఇబ్బంది అయితే ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు అందుబాటులో వుండి ప్రథమ చికిత్స అందిస్తారని కలెక్టర్ చెప్పారు. గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టాలి, ఏయే పనులు అవసరమో గుర్తించి ఉపాధిహామీ పథకం కింద మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఉపాధిహామీ పథకంలో వేజ్ ఎంప్లాయ్‌మెంటు, మెటీరియల్ కాంపోనెంట్ పెంచడమే తమ ప్రధానలక్ష్యంగా కలెక్టర్ చెప్పారు.

**గ్రామస్థులతో కలెక్టర్ ముఖాముఖి**

గ్రామసభలో కలెక్టర్ నువ్వూరుపాడు గ్రామస్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. గ్రామసభ అంటే గ్రామస్థులు మాట్లాడాలని కలెక్టర్ సూచించడంతో గ్రామస్థులందరూ తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో పైప్‌ల్కెన్ డ్యామేజ్ అవడం వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, చెరువు నీరు వచ్చే సప్లయ్‌ఛానల్ పూడిక తొలగించాలని, శ్మశానంకు వెళ్లే దారి బాగు చేయించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, గ్రామంలో చెడిపోయిన బోర్లు బాగు చేయించాలని, ఎస్‌టి కాలనీకి తాగునీరు అందించాలని గ్రామస్థులు కోరారు. భూముల రీసర్వే వల్ల గ్రామాల రైతుల మధ్య విభేధాలు, తగాదాలు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడుతూ శ్మశానానికి దారి ఉపాధిహామీ,జడ్పీ నిధులతో వేయిస్తామని, ఆక్రమణలు ఉంటే సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి 2025 నాటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తికి 155 లీటర్ల మంచినీటిని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. గ్రామస్థాయి అధికారులకు గ్రామంలోని సమస్యలు తెలిసి వుండాలన్నారు. గ్రామాల స్వయం సమృద్ధికి గ్రామస్థులు కూడా సహకారం అందించాలని కోరారు. పలువురు మహిళలు, పురుషులు తమ సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారు. గ్రామసభ ప్రారంభానికి ముందు స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాజంలి ఘటించి నివాళులర్పించారు. ఈ గ్రామసభలో ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, ఇన్‌చార్జి ఆర్డీవో ప్రేమ్‌కుమార్, సర్పంచ్ దొరసానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పనులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ముందస్తు ప్రణాళిక

## గ్రామాల్లోని ప్రజల అవసరాల మేరకు పనులు గుర్తింపుకు గ్రామ సభ - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

చింతలపూడి/ఏలూరు,తెలంగాణ ముచ్చట్లు : గ్రామాల అభివృద్ధిలో పయనించాలంటే ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పనులను చేపట్టడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శుక్రవారం చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామ సచివాలయం వద్ద మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆంధ్రప్రదేశ్ 2024-25 ఆర్థిక సంవత్సర పనులు గుర్తింపుకు ప్రణాళిక ప్రక్రియమీద గ్రామ సభ జిల్లా నీటియాజమాన్య సంస్థ ఏలూరువారి ఆధ్వర్యంలోగ్రామ సర్పంచితొమ్మండ్రు భూపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిధులుగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి జిల్లాలో 547 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని చెప్పారు.గ్రామ ప్రజలకు సుపరిపాలన అంధించడంలో అభివృద్ధి, సంక్షేమ అమల్లో నిర్మాణాత్మకమైన పాత్రను పోషించే విధంగా గ్రామ ప్రజలు పరిపాలనా విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రగడవరం గ్రామాన్ని మోడల్ పంచాయితీగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ కృషిచేయాలన్నారు. డెంగ్యూ కు సంబంధించిన కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా గ్రామస్థులందరూ అప్రమత్తమై వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎఎన్ఎంలు, ప్రతిఇంటికి వెళ్లి సర్వేచేపట్టి డెంగ్యూకు సంబంధించిన అలాగే వైరల్ జ్వరాలను గుర్తించి తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రగడవరం గ్రామ పంచాయితీల్లో గ్రామ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ పంచాయితీలు కృషి చేయాలన్నారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని చెప్పిన మహాత్ముని మాట్లను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ వ్యవస్థను పారదర్శకతతో నిర్వహించడానికి చర్యలు చేపట్టారని ఇందులో భాగంగానే ఒక్క రోజులోనే రాష్ట్రంలో అన్ని పంచాయితీల్లో గ్రామాల్లో అభివృద్ధి పనులు గుర్తించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా అభివృద్ధి పనులను సభాముఖంగా తెలియజేసిన వాటిని గుర్తించి వాటి అమలుకు చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. ఏలూరు నీటియాజమాన్య సంస్థ పిడి రాము మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టం చేయబడిందని దీనిద్వారావేతనదారులకు నూరు రోజులు పనికల్పించడం జరుగుతుందని కుటుంబానికి ఒకరికి మాత్రమే జాబ్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రామాల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు, చెక్ డ్యాంలు, చెరువులు, అంతర్గతరోడ్లు, తదితర 87 రకాల పనులను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఇంటర్నల్ మెటీరియల్ వర్క్సకింద 8 సిసి రోడ్లు, పంటకాలువ కింద 13, అలాగే పండ్ల తోట్లకు సహకారం గురించి ఈ సభలో చర్చించడం జరిగిందని తెలిపారు. ఇంకా ఏమైనా పనులు కావాలంటే గ్రామ సభలో ప్రత్యేక కౌంటరును ఏర్పాటుచేశామని పనికి సంబంధించిన ధరఖాస్తును కౌంటర్ లో అందజేయవచ్చుని తెలిపారు. ఈ సభలో రైతులకు సంబంధించి గోకులాలు, షెడ్లు, పశుగ్రాసం, తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, స్థానిక శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ బి. మోహన్ మురళీధర్, జెడ్పిటిసి, యంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# ఆంధ్రకేసరి టంగుటూరికి కలెక్టర్ ఘన నివాళి



విశాఖపట్టణం,తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నివాళు లర్పించారు. స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సమాజానికి ప్రకాశం పంతులు అందించిన సేవలను స్మరించుకున్నారు. కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ప్రభుత్వ కార్యాలయాలను త్వరలో ఆకస్మిక తనిఖీ చేయునున్న రాష్ట విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



మంగళగిరి,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ కార్యాలయాల్లో, వార్డ్ సచివాలయాల్లో కొంతమంది సిబ్బంది ఫీల్డ్ వర్క్ అనే సాకు చూపుతూ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇటీవల ప్రజాదర్బాలో లోకేష్ దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వినికిడి.. మంగళగిరి గ్రూప్ టెంపుల్స్ సంబంధించిన అధికారి ఏరోజుకూడా మంగళగిరి కార్యాలయం లో అందుబాటులో ఉండడు.. ఎవరైనా అడిగితే నేను గ్రూప్ టెంపుల్స్ కు సంబంధించిన అధికారిని ఎక్కడైనా ఉండొచ్చు అంటూ సమాధానం.. ఇదే పరిస్థితి వార్డు సచివాలయాల్లో కూడా ఉండడం గమనార్హం. ఇటువంటి నిర్లక్ష్యపు ఉద్యోగుల భరతం పట్టడానికి ఆకస్మిక తనిఖీ చేయునున్న రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్..

# పల్లె పల్లెకు ప్రగతి శోభే ప్రభుత్వ ధ్యేయం

- స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం
- సమన్వయంతో పల్లెల అభివృద్ధికి బాటలు
- గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీలు
- గ్రామాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు
- మార్టూరు,దర్శి గ్రామ సభలలో ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో కుప్పకూలిన పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని,పల్లె పల్లెకు ప్రగతి శోభే ప్రభుత్వ ధ్యేయమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో భాగంగా శుక్రవారం మార్టూరు, ఇసుక దర్శి గ్రామాలలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి వెలుగులు పంచాలనే లక్ష్యంతో పటిష్ట ప్రణాళికలతో అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లె సీమలను ప్రగతి బాట పట్టించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు.పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవానికి నాంది పలికామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ లు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో సమస్యల పరిష్కారానికి స్వర్ణ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సభలను నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలకు పూనుకుందన్నారు. గ్రామాల అభివృద్ధికి గ్రామసభల ద్వారా ప్రజల మనోభావాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గాంధీజీ కలలో నిజం చేసేందుకు గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, ఎల్పీజీ కనెక్షన్లతో పాటు గ్రామాలకు ఉమ్మడి సౌకర్యాలైన తాగునీటి సరఫరా పథకం, డ్రైనేజీ, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధిలైట్లు, సీసీ రోడ్లు, మన వ్యర్థాల నిర్వహణ, అన్ని గ్రామాలకు, గ్రామాల నుంచి మార్కెట్లకు, సమీప నగరాలకు రహదారి సౌకర్యం, గ్రామ పంచాయతీ రోడ్లు, అంతర్గత రోడ్డు, లింక్లోరోడ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులైన కందకాలు, ఫారంపాండ్స్, నీటి సంరక్షణ చర్యలు చేపట్టి ఉద్యానవనం, సెరికల్చర్ అవసరమైన మౌలిక వసతులు, పశువుల కొట్టాలు, పశువులకు సంబంధించిన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చూసిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలన్నారు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధి దిశగా పనిచేయాలని సూచించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం తెలిపి నట్లు వివరించారు. 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలని, గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక రచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడేళ్ల పదవీ కాలంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలకు అండగా నిలవడం సంతృప్తినిచ్చింది

## - రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్



విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు : మూడేళ్ల పదవీ కాలంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలకు అండగా నిలవడం సంతృప్తినిచ్చిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ అంతస్తులోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 24 ఆగష్టు, 2021న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు 3 ఏళ్ల పాటు షెడ్యూల్డ్ కులాల ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పాటుపడ్డానన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ హోదాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా షెడ్యూల్డ్ కులాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించానన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా రాష్ట్రంలో శ్రీకాకుళం నుండి అనంతపురం దాకా 6 సార్లు పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించానన్నారు. ప్రజల నుండి ప్రత్యక్షంగా ఫిర్యాదులతో పాటు, ఫోన్లు, వాట్సాప్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా స్వీకరించి ప్రజా సమస్యలను పరిష్కరించానన్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా బాధితుల సమస్య పరిష్కారానికే ప్రాధాన్యతనిచ్చి బాధ్యతాయుతంగా పనిచేశానన్నారు. తన హయాంలో 90 శాతం వరకు ప్రజలకు న్యాయం చేయగలిగానన్నారు. తన హయాంలో ఎస్సీ కమిషన్ అంటే బాధితులకు అండగా ఉంటుందన్న భరోసానివ్వడం ఆనందంగా ఉందన్నారు. సమస్య ఏదైనా విజయవాడ ఎస్సీ కమిషన్ కార్యాలయం లో చెబితే పరిష్కరించబడుతుందన్న భరోసా బాధితులకు కలిగించడం సంతోషాన్నిచ్చిందన్నారు. రాష్ట్ర చరిత్రలో 200 హియరింగ్ లు జరిపిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా తాను గర్వపడుతున్నానన్నారు.ఎస్సీకమిషన్ ఛైర్మన్‌గా ఇచ్చిన ఆదేశాలను సత్వరమే అమలు పరిచిన పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులకు, సహకరించిన కలెక్టర్లు, ఎస్పీలకు, పాఠశాల, కాలేజీ యాజమాన్యాలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. తన గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తెచ్చిన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా ప్రజల కష్టాలు తన కష్టాలుగా భావించి ఇకపైప్రజల్లోనే, ప్రజల కోసమే పని చేస్తానని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు.

# గ్రామంలోని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకోండి

## - ఉపాధి హామీ వేతన దారుల రోజువారీ రేటు పెరగాలి

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : గ్రామంలోని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకొంటే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం వుంటుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో సర్పంచి కడియం మౌనిక అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామసభలు ఏర్పాటు చేస్తోందన్నారు. కుటుంబ జీవనోపాధులు పెరిగి తద్వారా సమాజం, గ్రామాభివృద్ధికి చక్కటి ప్రణాళిక వేసుకోవాలన్నారు. గ్రామంలో మరింత మౌలిక సదుపాయాలు పెంచుకునేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీలకు 16 కోట్ల 85 లక్షల రూపాయలను విడుదల చేసిందన్నారు. గ్రామానికి మంజూరైన నిధులతో పెండింగ్ లో వున్న పనులను చేసుకునే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద రోజువారి వేతన దారులకు ప్రభుత్వం 300 రూపాయలు ఇస్తుందని కొలతల ప్రకారం పని చేయగలిగితే మెటీరియల్ కాంపోనెంట్ కింద మన గ్రామానికి మరిన్ని నిధులు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద 87 రకాల వ్యక్తిగత, సామాజిక అవసరాల పనులు చేసుకోవచ్చన్నారు. గ్రామానికి సర్వీస్ రోడ్ కావాలని అడిగారని.... నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి గ్రామానికి రోడ్డు వేయిస్తానని కలెక్టర్ అన్నారు. స్మశాన వాటికకు రోడ్డు, గంగవరానికి సీసీ రోడ్డు కనెక్టివిటీ, కేసీ కెనాల్ బ్రిడ్జి మరమ్మతులు, దోబీ ఘాట్, సిసి రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యత క్రమంలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ప్రధానంగా గ్రామంలోని ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్చించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అలాగే మురుగు కాలువలు, ఘన వ్యర్థాలు, అంతర్గత రహదారులు, గ్రామాల నుంచి మండల కేంద్రాల కు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన అభివృద్ధి, పశువుల పెంపకం తదితర అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు : బ్రిటిష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కొరకు ఎన్నో ఉద్యమాలు నడిపిన స్వాతంత్ర సమరయోధుడుగా టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని జిల్లా కలెక్టర్ చెప్పారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే పోరాట పటిమను అలవర్చుకున్నారని తెలిపారు. లా విద్యను అభ్యసిస్తూనే పోరాటాలు చేశారని, తెలుగు ప్రజలను చైతన్యపరిచిన గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. పొరుగు జిల్లాలోనే జన్మించినప్పటికీ ఉప్పు సత్యాగ్రహం, స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. అలాంటి మహనీయులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకుని రాష్ట్ర పండుగ్గా జరపడం సంతోషదాయకమన్నారు. ఆయన ఖ్యాతిని గుర్తు చేసుకుంటూ... ఆయన ధైర్యం, స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని మరింత ఇనుమడింప చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా కృష్ణా నదిపై నిర్మించిన వంతెనకు ఆనాటి ప్రభుత్వం ప్రకాశం బ్యారేజ్ గా నామకరణం చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# లగ్జరీ కార్లతో అక్కా చెల్లెళ్లు ధమాకా ఫెస్టివల్



అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాళ్లు జాన్వీ కపూర్- ఖుషి కపూర్ గురించి పరిచయం అవసరం లేదు. తొలుత జాన్వీ కపూర్ కథానాయికగా పరిచయమైంది. ఇప్పటికే స్టార్ గా నిరూపించుకుని కెరీర్ లో జోష్ చూపిస్తోంది. మరోవైపు ఖుషి కపూర్ ఓటీటీ సిరీస్ ది ఆర్చీస్ తో నటిగా పరిచయమైంది. ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అక్కా చెల్లెళ్ల గ్రాఫ్ పెరిగే క్రమంలో వరుసగా లగ్జరీ కార్లు కొనుగోలు చేస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆ ఇద్దరూ ఇటీవల ఒక్కొక్కటి రూ.2.5 లక్షల ఖరీదైన లగ్జరీబ్రాండ్ కార్లను కొనుగోలు చేసారు. ముందుగా ఖుషి కపూర్ మెర్సిడెస్ బెంజ్- జి క్లాస్ వాగన్ కార్ ని కొనుగోలు చేసింది. దీని ఖరీదు సుమారు 2.5 కోట్ల నుంచి 4 కోట్ల మధ్య ఉంది. అయితే ఖుషి కపూర్ సంపాదించిన దాంతోనే ఈ లగ్జరీ కార్ ని కొనుగోలు చేసిందా లేక పాపా బోనీ కపూర్ పేమెంట్ చేసారా? అన్నది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగానే జాన్వీ కపూర్ కూడా తన సోదరితో పోటీపడుతూ 2.5 కోట్ల ఖరీదు చేసే కొత్త టొయోటా లెక్సస్ ఎమ్‌పివిని కొనుగోలు చేసింది. తన కొత్త హీరో వరుణ్ ధావన్ తో కలిసి రైడ్ కి వెళ్లింది. టయోటా లెక్సస్ ఎమ్‌పివి విషయానికి వస్తే, తెలుగు చిత్ర పరిశ్రమలో ఈ లగ్జరీ కారును కొనుగోలు చేసిన మొదటి తెలుగు స్టార్ అక్కినేని నాగార్జున. ఎన్టీఆర్ కూడా కొనుగోలు చేసారు. ఇప్పుడు యువకథానాయికలు కూడా ఈ జాబితాలో చేరుతుండడం ఆశ్చర్యపరుస్తోంది. జాన్వీ కపూర్ ప్రస్తుతం ఎన్టీఆర్ సరసన దేవరలో నటిస్తోంది.

# కుందనపు బొమ్మలా కనువిందు చేస్తోన్న సంయుక్త



హీరోయిన్స్ ఎంత మోడ్రన్ గా కనిపించినా కూడా ఆ అందానికి మెరుగులు అద్దేది మాత్రం భారతీయ సంప్రదాయ వస్త్రధారణ అని ఓ వర్గం ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తుంటారు. చక్కగా చీరకట్టుకొని, నిండుగా ఆభరణాలు వేసుకొని కనిపిస్తే ఆ అందం ఎలాంటి వారినైనా ఇట్టే ఆకర్షిస్తుంది. ఇక కొంతమంది నటీమణులు చీరకట్టులో చాలా అందంగా కనిపిస్తారు. సౌత్ ఇండియన్ స్టార్ యాక్టర్ సంయుక్త మీనన్ ని అలా చీరలో చూస్తుంటే మాత్రం ఆమెలో ఒక క్వీన్ లా కనిపిస్తూ ఉంటుంది. ఆమె చేసే క్యారెక్టర్స్, వేసే కాస్ట్యూమ్స్ కారణంగా సంయుక్త మీనన్ పైన అందరికి ఒక రకమైన క్రేజ్ పెరిగింది. అందంగా కనిపించడానికి హాట్ హాట్ కాస్ట్యూమ్స్ వేయాల్సిన పని లేదు. నిండైన వస్త్రధారణలో కూడా గ్లామర్ గా కనిపించొచ్చు అని సంయుక్త మీనన్ ప్రూవ్ చేస్తూ ఉంటుంది. ఇండియన్ ట్రెడిషనల్ అవుట్ ఫిట్ లతోనే ఆమె ఎక్కువగా ఫోటోషూట్ లలో సందడి చేస్తూ ఉంటుంది. తన అందంతో అందరిని ఎట్రాక్ట్ చేస్తూనే కనికట్టు చేసే రూపంతో సంయుక్త మనసు దోచేస్తుంది. అందుకే సోషల్ మీడియాలో సంయుక్త మీనన్ కి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ ఉంది. ఇదిలా ఉంటే తాజాగా హైదరాబాద్ %ఐద్గ% లో ఒక జ్యూయిలరీ షాప్ లాంచింగ్ లో సంయుక్త చీఫ్ గెస్ట్ గా పాల్గొంది. ఇందులో చక్కనైన ట్రెడిషనల్ చీరకట్టులో జ్యూయిలరీ అలంకరించుకొని పెళ్లి కూతురులా ముస్తాబై ఫోటోలకి ఫోజులిచ్చింది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. స్కై బ్లూ కలర్ శారీ కట్టుకొని దానిపై అదిరిపోయే జ్యూయిలరీ కలెక్షన్స్ ని వేసుకొని కనిపిస్తూ ఉండే కుందనపు బొమ్మలా ఉందనే మాట నెటిజన్లు నుంచి వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం తెలుగులో నిఖిల్ కి జోడీగా స్వయంభు సినిమాలో చేస్తోంది. మలయాళంలో మోహన్ లాల్ రామ్ మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే మహారాగ్ని సినిమాతో సంయుక్త బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది.

# మామ్ ని తలపించిన స్వీట్ డాటర్ క్యూట్ లుక్!




బాలీవుడ్ కి మరో నట వారసురాలు ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ అజయ్ దేవగణ్ మేనల్లుడు ఆమన్ దేవగణ్ తో నటిస్తోన్న చిత్రంతో లాంచ్ అవుతుంది. ప్రస్తుతం ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. అయితే అంతకంటే ముందే అమ్మడు నెటి జనుల అటెన్షన్ డ్రా చేస్తోంది. తెరంగేట్రానికి ముందే కవర్ పేజీలో హాట్ ఫోజులతో అదరగొడుతుంది. సోషల్ మీడియాలో అంతకంతకు పాపులారిటీ పెంచుకుంటుంది. ఇప్పటికే రాషా తడానీ సిరీస్ నుంచి రిలీజ్ అయిన ఫోటోలకు మంచి ఆదరణ లభించింది. తాజాగా అమ్మడు గ్రాజియా ఇండియ కవర్ పేజీపై హొయలు పోయిన తీరు ఇంట్రెస్టింగ్. అమ్మడు బ్లూ కలర్ డిజైనర్ ఫ్లోరల్ దుస్తుల్లో స్కిన్ షోతో ఆకర్షిస్తుంది. ఫ్లోర్ పై పడుకుని వయ్యారమైన భంగిమల్లో ఫోజులిచ్చింది. అమ్మడి మ్యాకప్ అలంకరణ..హెయిర్ స్టైల్ ప్రతీది ఎంతో అందంగా హైలైట్ చేస్తున్నాయి. అన్నింటినీ మించి రవీనా టాండన్ నోటి నుంచి ఊడిపడినట్లే ఉంది. అచ్చంగా అమ్మనే మరిపిస్తుంది. కళ్లు.. ముక్కు. .పెదాలు ముఖమంతా అమ్మకు అచ్చుగుద్దినట్లే ఉంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.

# 'డాన్ 3'లో శోభిత ప్రత్యేక గీతం?



ఇటీవలే అక్కినేని నాగచైతన్యతో శోభితకు నిశ్చితార్థమైంది. త్వరలోనే ఈ జంట వివాహ బంధంతో ఒకటి కానున్నారు. అయితే పెళ్లి తర్వాత కూడా శోభిత నటిగా కెరీర్ ని కొనసాగించనుందని తాజా పరిణామం చెబుతోంది. శోభిత తదుపరి కథానాయికగా తన కెరీర్‌ని కొనసాగిస్తుంది. అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ నుంచి ఆఫర్లకు కొదవేమీ లేదని తెలిసింది. తాజా సమాచారం మేరకు.. రణ్‌వీర్ సింగ్ డాన్ 3లో శోభితా ధూళిపాళ నటించే అవకాశం ఉంది. సూపర్‌హిట్ ఫ్రాంచైజీ మూడవ భాగంలో ప్రత్యేక గీతం కోసం తనను మేకర్స్ సంప్రదించారు. తాజా కథనాల ప్రకారం శోభిత ప్రస్తుతం దర్శకుడు ఫర్హాన్ అక్తర్‌తో చర్చలు జరుపుతోంది. అతడితో పలుమార్లు సమావేశాలు పూర్తయ్యాయని తెలిసింది. తనదైన బహుముఖ ప్రజ్ఞతో ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్న శోభిత డాన్ 3లో ఈ ప్రత్యేక గీతంలో కనిపించాలని ఫర్హాన్ పట్టుబడుతున్నారని తెలిసింది. శోభిత తప్ప దానికి ఇంకెవరూ అవసరం లేదని అతడు భావిస్తున్నారట. అందువల్ల శోభిత ఈ అవకాశాన్ని కాదనలేదు. అయితే ఇంతవరకూ ఒప్పంద పత్రాలపై ఎలాంటి సంతకం చేయలేదు అని టాక్ వినిపిస్తోంది. డాన్ 3 రిలీజ్ ఎప్పుడు? డాన్ 3 కంటెంట్ రీత్యా 2025 మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో ఒకటిగా రికార్డుల్లో ఉంది. గత సంవత్సరం ఫర్హాన్ అక్తర్ ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసారు. రణవీర్ సింగ్ కొత్త డాన్ అని ధృవీకరించి అందరికీ షాక్ ఇచ్చాడు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com